క్లుప్తంగా

చింతపల్లి ఎస్‌ఐగా బాలకృష్ణ



చింతపల్లి : చింతపల్లి ఎస్‌ఐగా బాలకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్‌ఐగా పనిచేసిన రమేశ్‌ నల్లగొండ వీఆర్‌కు అటాచ్‌ కాగా దేవరకొండలో పనిచేస్తున్న బాలకృష్ణ చింతపల్లికి బదిలీ అయ్యారు.

కనీస వేతనం రూ.26వేలు అందించాలి

హాలియా: మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. ఈమేరకు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్‌ 5న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మమ్మ, వెంకటమ్మ, శోభ, మట్టమ్మ, పిచ్చమ్మ, గౌసియా, కమలమ్మ, సైదమ్మ ఉన్నారు.

స్టడీ మెటీరియల్‌ అందజేత

మిర్యాలగూడ: దామరచర్ల మండల కేంద్రంలోని శాంతినికేతన్‌ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం కస్తూరి శ్రీచరణ్‌ సహకారంతో కస్తూరి ఫౌండేషన్‌ సభ్యుడు గుడిపాటి కోటయ్య స్టడీ మెటీరియల్‌ అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లీమా మేరీ, ఉపాధ్యాయులు సత్యనారాయణ, వెంకట్‌, హనుమాన్‌, భీష్మారెడ్డి, శ్రీను, జాన్‌పీటర్‌, దుర్గ, సునీతారెడ్డి, పావని, సునీత, లలిత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ పార్టీని గెలిపించాలి

డిండి: నిజాం పాలన కొనసాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పి, కాంగ్రెస్‌ పార్టీని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ నేనావత్‌ బాలూనాయక్‌ అన్నారు. శుక్రవారం డిండి మండల పరిధిలోని కామేపల్లి, ఉమ్మడి దాసరి నెమలిపూర్‌ గ్రామపంచాయతీల్లో నిర్వహించిన హాథ్‌ సే హాథ్‌ జోడో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మండలాధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ బద్దెల శ్రీను, ఎస్టీ సెల్‌ మండలాధ్యక్షుడు లక్పతినాయక్‌, రమేష్‌, శ్రీను, వెంకటయ్య పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రం

మిర్యాలగూడ: కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు డబ్బికార్‌ మల్లేష్‌ ఆరోపించారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో రైతు సంఘం మండల కార్యదర్శి లావూడి ఎర్రనాయక్‌ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్యాంకుల విలీనాలు, ఎల్‌ఐసీ ప్రైవేటీకరణ, వ్యవసాయ నల్లచట్టాలు, కార్మికుల పనిదినాలు కల్పించకపోవడం వంటి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రతిఒక్కరూ తిప్పి కొట్టాలన్నారు. వచ్చే నెల 5న ఢిల్లీలో నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సైదులు, పాపానాయక్‌, దయానంద్‌, వినోద్‌, శ్రీను, సైదానాయక్‌, అంజయ్య, ప్రసాద్‌, గోపి, విజయ్‌, లక్ష్మయ్య, రాజు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

మిర్యాలగూడ టౌన్‌ : యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన మిర్యాలగూడ మండల పరిధిలో ఆలస్యంగా శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ సమీపంలో గల మల్లికార్జునరావు ఇటుకబటీలో చాల కాలంగా ఒడిశా రాష్ట్రానికి చెందిన ఉల్లాస్‌ చిను గౌస్‌ తన కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. దీంతో ఆయన కుమారుడు బిద్యాధర్‌ చిను గౌస్‌ హోళి పండుగ రోజున బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఈ బిద్యాధర్‌ పుట్టుకతోనే చెవిటి, మూగ యువకుడు. హోళి రోజు బహీర్భూమికి వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసరాలతో పాటు చుట్టూ పక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ తెలియలేదు. దీంతో రూరల్‌ పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రామ్మూర్తి తెలిపారు.

వైభవంగా రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తులు

చింతపల్లి: మండల పరిధిలోని వెంకటంపేట గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవం కనులపండువగా సాగింది. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌ కాయితి జితేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్‌ ధరణిపతి రమణారావు, మాజీ సర్పంచ్‌ దాసరి శ్రీనివాస్‌యాదవ్‌, యాదగిరి, ప్రభాకర్‌రావు, కృష్ణమాచారి, పాండురంగారావు, రాధాకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్యనే మురుగునీరు

- తెగిన డ్రెయినేజీ కాలువ కట్ట
- మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌కు వచ్చి చేరుతున్న మురుగునీరు
- పట్టించుకోని మున్సిపల్‌ అధికారులు

మిర్యాలగూడ టౌన్‌ : పట్టణంలోని 35వ వార్డులో ఇళ్ల మధ్యనే మురుగునీరు చేరడంతో ఆ ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని హనుమాన్‌పేట మీదుగా అశోక్‌నగర్‌, రెడ్డికాలనీ, ముత్తిరెడ్డికుంట, వినోభానగర్‌, సుందర్‌నగర్‌, గాంధీనగర్‌ మీదుగా హౌజింగ్‌బోర్డు చెరువులోకి మురుగు నీరు వెళ్తుంది. అయితే గాంధీనగర్‌ శివారులోని డ్రెయినేజీ కాలువ కట్ట తెగిపోయింది. దీంతో చెరువులోకి వెళ్లే మురుగునీరు గాంధీనగర్‌లోని కొండూరు వీరయ్య రైస్‌ మిల్లు వెనుక భాగానికి చేరుతున్నాయి. అక్కడే సుమారు 30 గృహాలు ఉన్నాయి. మురుగునీరు ఇంటి గోడలకు ఆనుకుని నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తోంది. ఈ డ్రెయినేజీ నుంచి వచ్చే వ్యర్థాలన్నీ ఈ గృహాల మధ్యనే ఉంటుండడంతో పందులు, కుక్కలు అక్కడే సంచరిస్తున్నాయి. దోమల బెడద కూడా అధికమైందని, ఇటు దుర్వాసనకు, అటు రాత్రి వేళల్లో దోమల బెడదకు ఇంట్లో ఉండలేని పరిస్థితి నెలకొందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని స్థానిక కౌన్సిలర్‌, అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లామని, అయినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మున్సిపల్‌ అధికారులు స్పందించి తక్షణమే డ్రెయినేజీ కాలువ కట్టను నిర్మించి ఇళ్ల మధ్యన మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



గాంధీనగర్‌ శివారులో ఓ ఇంటి సమీపంలో చేరిన మురుగునీరు

దుర్వాసన వస్తోంది



హనుమాన్‌పేట నుంచి హౌజింగ్‌బోర్డు చెరువులోకి వెళ్లే ప్రధాన డ్రెయినేజీ కాలువ కట్ట తెగి మురుగు నీటితో పాటు ఇతర వ్యర్థాలు ఇళ్ల మధ్యకు వచ్చి చేరుతున్నాయి. దీంతో దుర్వాసన వస్తోంది. తక్షణమే మురుగు కాలువ కట్టకు మరమ్మతులు చేపట్టాలి.

– పద్మ, గాంధీనగర్‌

కౌన్సిల్‌ దృష్టికి తీసుకెళ్తా

ప్రధాన నాలా కట్ట తెగిన విషయాన్ని కౌన్సిల్‌ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. ప్రధాన డ్రెయినేజీ నుంచి చెరువుకు వెళ్లే కట్ట తెగిన విషయాన్ని కౌన్సిలర్‌ నా దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

– రవీందర్‌సాగర్‌, మున్సిపల్‌ కమిషనర్‌, మిర్యాలగూడ

అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌

దేవరకొండ: అంధత్వ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్‌ రవీంద్రకుమార్‌ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం ద్వారా 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అరుణ, ఎంపీడీఓ శర్మ, వైస్‌ ఎంపీపీ సుభాష్‌గౌడ్‌, సర్పంచ్‌ ఇద్దయ్య, సరియా, కాశీరెడ్డి, రవీందర్‌రెడ్డి, లక్ష్మయ్య, వెంకట్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ తదితరులున్నారు.



కంటి అద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

దేవరకొండ: మహిళలు స్వయం శక్తితో ఎదగాలని ఎమ్మెల్యే రమావత్‌ రవీంద్రకుమార్‌ అన్నారు. దేవరకొండ పట్టణంలోని విలేజ్‌ డెవలప్‌మెంట్‌ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్‌ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు శుక్రవారం ఆయన సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్‌ ఎంపీపీ చింతపల్లి సుభాష్‌ గౌడ్‌, మారుపాకుల సురేష్‌గౌడ్‌, రామయ్య, చక్రవర్తి, రామకృష్ణ, ప్రవీణ్‌, పొట్టరాజు తదితరులున్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

త్రిపురారం: మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నర్లకంటిగూడెంలో ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం శ్రీసీతారాముల వారి కల్యాణం నిర్వహించారు. ప్రధాన పూజారులు రాధాకృష్ణ, లోకేష్‌ శర్మ సమక్షంలో గణపతి పూజ, అనంతరం కల్యాణం జరిపించారు. అనంతరం మహిళల కోలాటాలు, సాంస్కృతిక నృత్యాల నడుమ స్వామి వారిని వీధుల వెంట ఊరేగింపు నిర్వహించారు.

ఆస్తి పన్ను చెల్లించకుంటే నోటీసులు జారీ చేస్తాం

- మున్సిపల్‌ చైర్మన్‌ తిరునగరు భార్గవ్‌

మిర్యాలగూడ టౌన్‌: మున్సిపాలిటీ పట్టణ ప్రజలు ఈనెల 31 వరకు పూర్తి స్థాయిలో ఆస్తి పన్నులు చెల్లించాలని, లక్ష రూపాయల వరకు పైబడిన వారికి నోటీసులు జారీ చేస్తామని మున్సిపల్‌ చైర్మన్‌ తిరునగరు భార్గవ్‌ అన్నారు. శుక్రవారం మున్సిపల్‌ కార్యాలయంలోని ఆయన తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మున్సిపాలిటీలో 2022– 23 ఆర్థిక సంవత్సరానికి రూ.8 కోట్ల 82 లక్షలకు ప్రస్తుతం రూ.5 కోట్ల 27లక్షల వరకు వసూలయ్యాయని తెలిపారు. ఇంకా రూ.3 కోట్ల 69లక్షలు వసూలు కావాల్సి ఉందన్నారు. పాత బకాయిలు రూ.16 కోట్ల70లక్షల వరకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటిలో ఎక్కువగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి రావాల్సి ఉందన్నారు. ఆస్తి పన్ను సకాలంలో చెల్లించాలని, లేని పక్షంలో ఆస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు. మున్సిపాలిటీలో కుక్కలు, కోతుల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో మున్సిపల్‌ కమిషనర్‌ రవీందర్‌సాగర్‌, మున్సిపల్‌ రెవెన్యూ అధికారిణి కళ్యాణి, ఆర్‌ఐ రాకేష్‌, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ వెంకటరమణ తదితరులున్నారు.



మాట్లాడుతున్న భార్గవ్‌

ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు పెంచాలి



మాట్లాడుతున్న బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్‌: ఉపాధి హామీ పనిదినాల సంఖ్య రెండు వందలకు పెంచాలని, రోజు కూలి రూ.500 ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు వలస పోకుండా ఉండేందుకు పని దినాలు పెంచాలని, మిషన్ల ద్వారా పనులు చేస్తుండటంతో కార్మికులకు పనులు లేకుండా పోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలలుగా రేషన్‌ బియ్యం ఇవ్వడం లేదని, కేంద్రం ఇచ్చే రేషన్‌ మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. రెండు ప్రభుత్వాలు కలిసి 10కిలోల బియ్యం ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో డివిజన్‌ నాయకులు పేరుపొంగు లక్ష్మయ్య, ఎండీ సయ్యద్‌, లింగానాయక్‌, వెంకన్న, రాములు, శాంతి, లావణ్య, గురువయ్య తదితరులున్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

మిర్యాలగూడ అర్బన్‌: విద్యార్థి దశ నుంచే గట్టి పునాది ఏర్పరుచుకుని, ఉన్నత శిఖరాలను చేరాలని ఎంఈఓ బాలాజీ నాయక్‌ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్‌ ప్రధానోపాధ్యాయుడు కొర్ర కృష్ణ, ఎస్‌ఎంసీ చైర్మన్‌ నాగమణి, ఉపాధ్యాయులు ఉన్నిసాబేగం, లాలోజీ, శ్రీనివాస్‌, విజయ, జనార్దన్‌, రేణుక, లక్ష్మి, శారదాబాయి ఉన్నారు.

ప్రొజెక్టర్‌ అందజేత

మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాలకు రిటైర్డ్‌ ప్రధానోపాధ్యాయుడు అంజన్‌రాజు రూ.30వేల విలువ గల ప్రొజెక్టర్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్‌, ప్రధానోపాధ్యాయుడు తిరుపతి వెంకటరమణ, శ్రీనివాస్‌, రత్నాకర్‌రెడ్డి తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ బాలాజీ నాయక్‌

ప్రతిఒక్కరికీ చట్టాలపై అవగాహన తప్పనిసరి



మాట్లాడుతున్న జడ్జి రవీందర్‌

చందంపేట: భారత రాజ్యాంగంలో పొందుపర్చబడిన చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని దేవరకొండ న్యాయ సేవాధికార సంస్థ, ప్రిన్సిపల్‌ జూనియర్‌ సివిల్‌ జడ్జి రవీందర్‌ అన్నారు. శుక్రవారం చందంపేట మండలంలోని పోలేపల్లి గ్రామంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. క్షణికావేశానికి లోనుకాకుండా శాంతియుత మార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ నాగిళ్ల జంగమ్మ, బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు రమా శంకర్‌, కర్నాటి సురేష్‌, ఎస్‌ఐ రాజు, మోహన్‌కృష్ణ, నాగిళ్ల మహేశ్‌ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయాలని వినతి

అడవిదేవులపల్లి : గత ఎన్నికల్లో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.లక్ష రుణమాఫీ చేయాలని డిమాండ్‌ చేస్తూ శుక్రవారం తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట బీజేపీ, కిసాన్‌ మోర్చా ఆధ్వర్యంలో రైతుదీక్ష చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ధరణి పోర్టల్‌లో అవకతవకలు జరగకుండా చూడాలని, వ్యవసాయానికి 24గంటల పాటు విద్యుత్‌ సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, రవీందర్‌, రమేష్‌ తదితరులున్నారు.

సావిత్రీబాయి పూలే సేవలు మరువలేనివి

మిర్యాలగూడ టౌన్‌: మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో గల షెడ్యూల్డ్‌ కులాల సంక్షేమ సంఘం డివిజన్‌ కార్యాలయంలో శుక్రవారం సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు మాడ్గుల శ్రీనివాస్‌, సామాజిక వేత్త డాక్టర్‌ జాడీ రాజు, సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బాబురావు తదితరులున్నారు. అదేవిధంగా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి చిరంజీవి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్‌ సింగమాల వెంకటరమణయ్య, రాష్ట్ర చైర్మన్‌ దబ్బెటి శ్రీనివాస్‌ తదితరులున్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రీబాయిపూలే వర్ధంతి కార్యక్రమంలో సంఘం నాయకులు జయరాజు, నాగభూషణం, కొనగంచి వెంకన్న గౌడ్‌, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, నాయకులు వెంకటేశ్వర్లు, సతీష్‌, శ్రీను తదితరులున్నారు.

దేవరకొండ: మహిళల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన సావిత్రీబాయి పూలే సేవలు మరువలేనివని డాక్టర్‌ బీఆర్‌ అంబేద్కర్‌ భవన నిర్వహణ కమిటీ అధ్యక్షుడు పొట్ట మురళి అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్‌ విగ్రహం ఎదుట ఆమె వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డా.ఏకుల రాజారావు, ఎర్ర ఆంజనేయులు, పొట్ట సుగుణయ్య, తౌఫిక్‌, శ్రీనివాస్‌గౌడ్‌, ఎనివాస్‌, కంబాలపల్లి ఆనంద్‌, మురళీకృష్ణ, కంబాలపల్లి వెంకటయ్య, బుర్రి వెంకన్న, యాదగిరి తదితరులున్నారు.

మిర్యాలగూడ అర్బన్‌: సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని విద్యుత్‌ డివిజన్‌ కార్యాలయంలో శుక్రవారం విద్యుత్‌ బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మారం శ్రీనివాస్‌, ట్రాన్స్‌కో డీఈ వెంకటేశ్వర్లు, జ్యోతి కుమార్‌, దాసయ్య, సత్యనారాయణ, నిఖిత, ఉదయ్‌, బాబురావు, క్రాంతి కుమారి, పాండురంగ, భాస్కర్‌, రాంమూర్తి తదితరులున్నారు.



మిర్యాలగూడ పట్టణంలో సావిత్రీబాయి పూలేకు నివాళులర్పిస్తున్న నాయకులు

సినాప్స్‌ జూనియర్‌ కళాశాలలో...

పట్టణంలోని సినాప్స్‌ జూనియర్‌ కళాశాలలో బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, నాయకులు చేగొండి మురళియాదవ్‌, జ్వాలా వెంకటేశ్వర్లు, కళాశాల కరస్పాండెంట్‌ సురేందర్‌ ఉన్నారు.

హాలియా: బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ జవ్వాజి వెంకటేశ్వర్లు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్‌ డైరెక్టర్‌ సురభి రాంబాబు, పోతుగంటి తిరుమల్‌, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఊర్లగొండ వెంకటయ్య, డాక్టర్‌ సూర్యనారాయణ, పట్టణ యూత్‌ అధ్యక్షుడు పగడోజు సైదాచారి, ఐటిపాముల హరిబాబు, ఇరిగి అఖిల్‌, రావులపాటి రామలింగయ్య తదితరులున్నారు.

హాలియా : మహిళల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన సావిత్రీబాయి పూలే సేవలు మరువలేనివని చల్మారెడ్డిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసా వెంకన్న అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం హైస్కూల్‌లో నిర్వహించిన సావిత్రీబాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు ఆకురాతి అమృతయ్య, మందా సైదులురావు గౌతమ్‌, తుమ్మకొమ్మ రామకృష్ణ, శ్యామలాదేవి, చంద్రకళ తదితరులున్నారు.

కొండమల్లేపల్లి: ఆల్‌ ఇండియా సమతా సైనిక్‌ దళ్‌ ఆధ్వర్యంలో శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యేకుల సురేష్‌, నియోజకవర్గ అధ్యక్షుడు చిట్యాల గోపాల్‌, అంబికా శ్రీను, అంబేద్కర్‌ పాల్గొన్నారు.



దేవరకొండ: సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి: సావిత్రీబాయి పూలే జీవితం ఆదర్శనీయమని కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌ హెచ్‌ఎం మంద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో చెరుపల్లి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కొర్ర లోక్యనాయక్‌, చంద్రయ్య, ఎబినైజర్‌, సూర్య, నల్లా నరసింహ, జనార్దన్‌రెడ్డి, శ్రీపతిరావు, నరసింహారావు, కళమ్మ, నీరజ, సౌజన్య, ఉమా మహేశ్వరి పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని వద్దిపట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నక్క శ్రీనివాస్‌, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిడమనూరు: సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా నిడమనూరు మండలంలోని ముకుందాపురంలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, కత్తి లింగారెడ్డి, కోటేష్‌, చంద్రశేఖర్‌, సుదర్శన్‌, శ్రీకాంత్‌, శ్రీను, అరవింద్‌, వెంకటేశ్‌, కల్యాణ్‌ పాల్గొన్నారు.

సంక్షేమ పాఠశాలలో...

నిడమనూరులోని ప్రభుత్వ ఎస్సీ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలలో సావిత్రీబాయి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌సీ ఓహెచ్‌ అరుణకుమారి, ప్రిన్సిపాల్‌ అరుణ, పేరెంట్స్‌ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



హాలియాలో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు



మిర్యాలగూడ అర్బన్‌: బీసీ విద్యుత్‌ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..

ఘనంగా హోలీ వేడుక



కామదహనం చేస్తున్న గిరిజనులు

పెద్దవూర: మండలంలోని జయరాంతండాలో గిరిజనులు నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించుకునే హోలీని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో జన్మించిన మగ సంతానాన్ని ఇంటి ఎదుట కూర్చోబెట్టి దూండు నిర్వహించారు. ఒకరికొకరు రంగులను చల్లుకుంటూ సంప్రదాయ నృత్యాలు చేశారు.

శివాలయ పునర్నిర్మాణ కమిటీ ఎన్నిక

హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామంలో అహల్య నది ఒడ్డున శివాలయ పునర్నిర్మాణానికి శుక్రవారం వేదపండితులచే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం శివాలయ పునర్నిర్మాణ నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మజ్జిగపు అశోక్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కాకునూరి నారాయణ గౌడ్‌, మిట్టపల్లి వాసులు, చెరుకూరి కిరణ్‌కుమార్‌, చింతల చంద్రారెడ్డి, జూపల్లి శ్రీనివాస్‌, యడవెల్లి సోమశేఖర్‌, ప్రధాన కార్యదర్శిగా పిల్లి ఆంజనేయులు, కోశాధికారిగా చిట్టిప్రోలు శ్రీధర్‌, ఉపాధ్యక్షులుగా దేపావత్‌ ప్రసాద్‌నాయక్‌, తక్కెళ్లపల్లి సైదులు, జినకల హరిప్రసాద్‌, సహాయ కార్యదర్శులుగా కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, యడవెల్లి రంజిత్‌, పిల్లి బాలయ్య, తూటిపల్లి బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా జూపల్లి కృష్ణ, కాకునూరి శ్రీనివాస్‌, సింగారపు నగేష్‌, బక్కతట్ల శ్రీనును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గాదె అశోక్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి జూలకంటి హనుమంతురెడ్డి, గాదె సైదిరెడ్డి, కాకునూరి చంద్రశేఖర్‌, కుందూరు పెద్ద వెంకట్‌రెడ్డి, తూటిపల్లి సైదులు, జంపాల ఆనంద్‌కుమార్‌ తదితరులు ఉన్నారు.



ఎన్నికైన శివాలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..

కొండమల్లేపల్లి, వేములపల్లి, హాలియా, పెద్దవూర, పెద్దఅడిశర్లపల్లి, మాడుగులపల్లి మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్‌



వేములపల్లి: రావులపెంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు



మాడుగులపల్లి: చెరువుపల్లి ఉన్నత పాఠశాలలో..



హాలియా : పేరూర్‌ యూపీఎస్‌ విద్యార్థులు



పెద్దవూర : శాంతినికేతన్‌ పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు



పెద్దఅడిశర్లపల్లి: ఘట్‌నెమళిపురం పాఠశాలలో..



కొండమల్లేపల్లి : జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు